క్లుప్తంగా

కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా రవీందర్‌యాదవ్



నియామకపత్రం అందజేస్తున్న నర్సింహారెడ్డి

తలకొండపల్లి: కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా రవీందర్‌యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి తన నివాసంలో ఆయనకు నియామకపత్రం అందజేశారు. గతంలో కాంగ్రెస్ ఓబీసీ మండల చైర్మన్‌గా, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శిగా పార్టీ బలోపేతానికి రవీందర్‌యాదవ్ ఎనలేని కృషి చేశాడని డీసీసీ అధక్షుడు చల్లా నర్సింహారెడ్డి అన్నారు. అనంతరం రవీందర్‌యాదవ్ మాట్లాడుతూ.. పదవితో తనపై మరింత బాధ్యత పెరిగిదన్నారు. తనపై నమ్మకంతో పదవి కట్టబెట్టిన వంశీచంద్‌రెడ్డి, టీపీసీసీ కాంగ్రెస్ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భగ్‌వాన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు రాములు, డీసీసీ ప్రధాన కార్యదర్శి అంజయ్యగుప్తా, సర్పంచ్ శ్రీశైలం, అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్‌చార్జి అజీం, కిసాన్‌సెల్ మండలాధ్యక్షుడు విష్ణుగౌడ్, ఆరీఫ్, చెన్నకేశవులు, పాల్గొన్నారు.

పేదలకు అండగా 'ఐక్యత'

ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి



రాఘవేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కడ్తాల్: కల్వకుర్తి నియోజకవర్గంలో పేదలకు విద్య, వైద్యం, ఉపాధి కల్పనే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ పని చేస్తోందని ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని అపర్ణ పెద్దమ్మ ఆలయాన్ని ఫౌండేషన్ సభ్యులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ముదిరాజ్ సంఘం నాయకులు రాఘవేందర్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ, వార్డు సభ్యులు మహేశ్, నాయకులు ర మేశ్, వెంకటయ్య, బాలయ్య, యాదయ్య, రా ఘవేందర్, శ్రీను, కృష్ణ, వెంకటేశ్, శేఖర్, యా దయ్య, నర్సింహ, రాంచంద్రయ్య, సత్యం, యాదగిరి, ఐక్యత ఫౌండేషన్ సభ్యులున్నారు.

సమన్వయంతో ఓటరు జాబితా తయారీ

ఆర్డీఓ వెంకటాచారి



మాట్లాడుతున్న ఆర్డీఓ

తుర్కయంజాల్: బీబీబీఎల్ఓ, వివిధ పార్టీల బీఎల్ఏలతో సమన్వయం చేసుకుని ఓటరు జాబితా తయారు చేయాలని ఇబ్రహీంపట్నం ఆర్డీఓ వెంకటాచారి అన్నారు. శుక్రవారం రాగన్నగూడలోని ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒక ఇంట్లో ఆరు ఓట్ల కంటే ఎక్కువగా ఉంటే ప్రత్యక్ష సర్వే చేయాలని, వివరాలు సరిగ్గా లేకపోతే రాజకీయ పార్టీల బీఎల్ఏలతో చర్చించి వాటిని తొలగించాలని ఆదేశించారు. అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ అనితారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు బింగి దాసుగౌడ్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య, సీపీఎం నాయకులు పగడాల యాదయ్య వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా వార్డుల అభివృద్ధి

మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీని రాజకీయాలకు అతీతంగా అన్ని వార్డులను అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్‌పర్సన్ చెవుల స్వప్న, వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణరెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో స్థానిక కౌన్సిలర్ దండెం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రూ.25లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కమిషన్ సత్యనారయణ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజేందర్‌ముదిరాజ్, జయశ్రీరాజు, దీఊఊ అశోక్‌కుమార్, కాలనీవాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుడికి ఘన సన్మానం

పహాడీషరీఫ్: జల్‌పల్లి గ్రామంలోని న్యూసాదత్ నగర్‌కు సీసీ రోడ్డు మంజూరు చేయించడంలో ప్రత్యేక చొరవ తీసుకున్నందుకు మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు యంజాల జనార్దన్‌ను శుక్రవారం స్థానికులు ఘనంగా సన్మా నించారు. కాలనీకి సీసీ రోడ్డు లేని కారణంగా ప్రజ ల ఇబ్బందుల విషయమై జనార్దన్ మంత్రి సబితారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరు చేశారు. ఆయన్ను సన్మానించిన వారిలో సయీద్ పటేల్, మతీన్ పటేల్, అబ్బాస్, ఇద్రీస్, మెహరాజ్ పటేల్, నగేష్, జీషాన్, ఆమీర్ పాల్గొన్నారు.

తరుగు పేరిట దోపిడీ

వ్యాపారులు, దళారులు రైతులను మోసం చేస్తున్నారని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. సెంటర్ల నిర్వాహకులు, మిల్లర్లు కలిసి రైతులకు తీరని నష్టం చేస్తున్నారు. తరుగు పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారు. దీంతో అన్నదాతలు కన్నెర్ర చేశారు.

- బస్తాకు ఐదు కిలోల చొప్పున కోత
- ధాన్యం దహనం చేసి రైతుల ధర్నా

యాచారం: ధాన్యం తరుగు మోసంపై మంతన్‌గౌరెల్లి రైతులు ఆందోళన చేపట్టారు. బస్తాకు 5 కిలోల ధాన్యాన్ని తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారని నిర్వాహకులపై రైతులు మండిపడ్డారు. ఎన్నిసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులు చేసిన స్పందన లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యాచారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో మంతన్‌గౌరెల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేసే నిర్వాహకులు 40 కిలోల బస్తాకు 5 కిలోల చొప్పున తరుగు పేరుతో మోసం చేస్తున్నారని శుక్రవారం రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రం ఎదట బైఠాయించి ధర్నా, ఆందోళన నిర్వహించారు. దీంతో కాసేపు ధాన్యం కొనుగోళ్లను నిలిపేశారు. గంట పాటు ధర్నా, ఆందోళన నిర్వహించి అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతులకు మద్దతుగా సీపీఎం శ్రేణులు ఆందోళనలో పాల్గొన్నారు. తరుగు, తూకం పేరుతో క్వింటాల్ ధాన్యం కొనుగోలు చేస్తే అదనంగా 10 కిలోల ధాన్యాన్ని సేకరిస్తున్నారని అన్నారు. అనంతరం రైతులు కొనుగోలు కేంద్రం ఎదుట ధాన్యానికి నిప్పు అంటించి దహనం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి తరుగు, తూకం మోసాలను అరికట్టకపోతే ఆంతోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు తావునాయక్, చందునాయక్ తదితరులు పాల్గొన్నారు.



మంతన్‌గౌరెల్లి కొనుగోలు కేంద్రం ఎదుట ధాన్యాన్ని దహనం చేస్తున్న రైతులు

“మోసాలను కట్టడి చేయాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు తరుగు,తూకం పేరుతో క్వింటాల్ ధాన్యంలో 5 నుంచి 10 కిలోల అదనంగా సేకరించి రైతులను నిండా ముంచుతున్నారు. జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో మోసాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లర్లతో కుమ్మక్కై మోసాలకు పాల్పడుతున్నారు. మోసాలను అరికట్టకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తాం

– మధుసూదన్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి

ఘనంగా సంత్ సేవాలాల్ భోగ్‌బండార్

ఆమనగల్లు: మండల కేంద్రంలోని సేవాలాల్ మహారాజ్ గుట్టపై గిరిజనుల ఆరాధ్యదైవం సంత్‌సేవాలాల్ మహారాజ్ భోగ్ బండార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ అనితానాయక్, జెడ్పీటీసీ సభ్యురాలు అనురాధనాయక్, గిరిజన నాయకులు పాండునాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ మహారాజ్‌కు గిరిజనులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాండునాయక్, పూజారి హప్బాభావోజీ, సర్పంచ్ సోనుశ్రీనునాయక్, ఎంపీటీసీ సభ్యురాలు సరితానాయక్, ఉప సర్పంచ్ ప్రశాంత్, నాయకులు దశరథ్‌నాయక్, రవీందర్‌నాయక్, సురేశ్, నానునాయక్, రాములునాయక్, శంకర్‌నాయక్, రాంజనాయక్, రాములు, లక్ష్మణ్, తావు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న గిరిజనులు

30 నుంచి 'మహాజన్ సంపర్క్ అభియాన్'



సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరిన యువత

హయత్‌నగర్: ప్రధాని మోదీ ప్రధానిగా తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 30 నుంచి జూన్ 30 వరకు మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని.. కార్యక్రమ విజయవంతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని అర్బన్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్ళెం నవజీవన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం హయత్‌నగర్ డివిజన్‌లోని శాంతివనం టౌన్‌షిప్‌లో పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెల రోజుల్లో మొత్తం తొమ్మిది కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ పిలుపునిచ్చిందని, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే యోగా కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లాలన్నారు. జూన్ 21న నిర్వహించే యోగా డే సందర్భంగా ప్రతీ డివిజన్‌లోని బూత్ స్థాయిలో యోగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 23న శ్యాంప్రకాష్ ముఖర్జీ బలిదాన్ దివస్‌ను పురస్కరించుకుని ఆయనకు నివాళి, 28న ప్రధాని మన్‌కీ బాత్ రేడియో ప్రసంగాన్ని స్థానికులు వినే ఏర్పాట్లుఉ, జూన్ 23 నుంచి 30 వరకు ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కాలనీకి చెందిన పలువురు యువకులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఉగాది ఎల్లప్ప, గోవిందాచారి తదితరులు పాల్గొన్నారు.

వార్డుల అభివృద్ధికి కృషి

తుర్కయంజాల్: వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నానని బీఆర్ఎస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ రమావత్ కళ్యాణ్ నాయక్ అన్నారు. పురపాలక సంఘం పరిధి కమ్మగూడలోని 23వ వార్డు లక్ష్మీ నగర్ కాలనీలో శుక్రవారం ఆయన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మన్మోహన్ సింగ్, దశరథనాయక్, లాలునాయక్, రవినాయక్, రాకేశ్, యాకోబు తదితరులు పాల్గొన్నారు.



పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న కల్యాణ్ నాయక్

పాడి రైతుల వృద్ధికి 'ముద్ర'



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: పాడి రైతులు బ్యాంకులు అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సూచించారు. మండల కేంద్రంలోని ఎంబీఏ గార్డెన్‌లో శుక్రవారం విజయ డెయిరీ ఆధ్వర్యంలో పాడి రైతులకు బ్యాంకు రుణాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పాల ఉత్పత్తులను పెంచి పాడిరైతులు అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం విజయ డెయిరీ, ఎస్‌బీఐ బ్యాంకు ఒప్పందంతో బ్యాంకుల నుంచి ముద్ర రుణాలను అందించి ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పాడి రైతులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తేగా, వెంటనే టీఎస్‌డీడీసీఎఫ్ చైర్మన్ భరత్‌కుమార్‌కి ఫోన్ చేసి పాడి రైతుల సమస్యలను వివరించారు. లీటరు పాలకు రూ.4 ప్రోత్సాహకానికి సంబంధించిన సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి జెడ్పీటీసీ సభ్యుడు దశరథ్‌నాయక్, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మంజుల చంద్రమౌళి, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, టీఎస్‌డీడీసీఎఫ్ డీడీ శివాల్కర్‌యాదవ్, డిప్యూటీ డైరెక్టర్ నాగర్‌కర్నూల్ జిల్లా నాగరాజు, ఎంపీడీఓ రామకృష్ణ, మిల్క్‌సెంటర్ మేనేజర్ రాధిక, పశువైద్యులు భానునాయక్, రమేశ్, ఎస్‌బీఐ మేనేజర్ సుబ్రహ్మణ్యం, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, ఉప సర్పంచ్ రామకృష్ణ, విజయ డెయిరీ సొసైటీ అధ్యక్షుడు చేగూరి వెంకటేశ్, వివిధ గ్రామాల సహకార సంఘాల సొసైటీ అధ్యక్షుడు, పాడిరైతులు తదితరులు ఉన్నారు.

బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.15 కోట్లు

ఆమనగల్లు: నియోజకవర్గంలో పది బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.15 కోట్లు ఎస్డీఎఫ్ నిధులు మంజూరయ్యాయని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాంనుంతల గ్రామంలో ఆయన సర్పంచ్ సోనునాయక్, ఎంపీటీసీ సభ్యురాలు సరితానాయక్‌తో బ్రిడ్జి నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గానికి మహార్దశ ప్రారంభమైందన్నారు. ప్రజల చిరకాల

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

- రాంనుంతల వాగుపై రూ.1.10 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం

స్వప్నమైన రాంనుంతల వాగుపై రూ.1.10 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయన్నారు. రూ.15 కోట్ల ఎస్డీఎఫ్ నిధులతో ఎక్వాయిపల్లి, వెల్జాల్, మాదాయిపల్లి, గట్టు ఇప్పలపల్లి, మాడ్గుల, పోలేపల్లి, లింగరావుపల్లి, పడకల్, కొత్త, రాచూర్ తదితర గ్రామాలలో లింకు రోడ్లను బీటీ రోడ్లుగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు అనురాధనాయక్, ఎంపీపీ అనితానాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు కుమార్, రైతు బంధు కో ఆర్డినేటర్ రూప్‌సింగ్, మాజీ సర్పంచ్ హుమ్లానాయక్, ఉప సర్పంచ్ సోని, నాయకులు అర్జున్‌రావు, శేఖర్, యాదయ్య, సత్తయ్య, జైరాం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వీరన్నపల్లి గ్రామాభివృద్ధికి కృషి

తలకొండపల్లి: వీరన్నపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దనున్నట్లు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన తన నివాసంలో సర్పంచ్ నాగమణికి సీడీపీ నిధుల నుంచి రూ.3 కోట్ల విలువైన ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ నిధులతో గట్టు ఇప్పలపల్లి గ్రామం నుంచి వీరన్నపల్లి మీదుగా కల్వకుర్తి ప్రధాన రహదారి వరకు 5కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి సీడీపీ నిధుల నుంచి రూ.3కోట్ల ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జూన్‌లోగా బీటీరోడ్డు నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండ్రాతి నాగమణి, లింగంగౌడ్, సాయిరెడ్డి, భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

నూతన బస్సు సర్వీసు ప్రారంభం



బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కడ్తాల్: మండల పరిధిలోని మక్తమాదారం గ్రామంలో నూతన ఆర్టీసీ సర్వీసును గ్రామ సర్పంచ్ సులోచన, ఎంపీటీసీ సభ్యురాలు మంజుల, ఆర్టీసీ అధికారులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బస్సు రాత్రి 7.50గంటలకు ఉమెన్స్ కాలేజీ నుంచి బయలుదేరి తుక్కుగూడ, కందుకూరు, కడ్తాల్ మీదుగా రాత్రి 9.50 గంటలకు మక్తమాదారం చేరుకుంటుందని, తిరిగి ఉదయం 6.20గంటలకు మక్తమాదారం నుంచి బయలుదేరి, కడ్తాల్, ముచ్చర్ల, మీరాఖాన్‌పేట్, యాచారం, ఇబ్రహీంపట్నం మీదుగా కోఠి ఉమెన్స్ కాలేజీకి చేరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహగౌడ్, ఉప సర్పంచ్ గణేశ్, జర్నలిస్ట్ రామకృష్ణ, వార్డు సభ్యులు మహేందర్, శ్రీనివాస్, ప్రభాకర్‌గౌడ్, జంగయ్య శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.

బొడ్రాయి పండుగకు వెళ్లొస్తుండగా..

- అదుపుతప్పిన బైక్
- వ్యక్తి మృతి.. మరో ఇద్దరికి గాయాలు

ఇబ్రహీంపట్నం: బైక్ అదుపు తప్పి ఒకరు మృతి చెందగా.. మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ ఘటన ఇబ్రహీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ శేఖర్ తెలిపిన ప్రకారం .. నగరంలోని ఉప్పుగూడకు చెందిన ముగ్గురు వ్యక్తులు లోయపల్లిలో బొడ్రాయి పండుగకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో ఇబ్రహీం బాషా దర్గా వద్ద వీరి బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో వంశీ(40) అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు గాయపడినట్లు సమాచారం. ఈ ఘటనపై తమకు ఇంకా ఫిర్యాదు అందలేదని ఎస్ఐ చెప్పారు.

'ప్రజా గర్జన'ను విజయవంతం చేయండి

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు యాదయ్య

మంచాల: ప్రజా గర్జన సభను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఓరుగంటి యాదయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో సీపీఐ ప్రజా పోరుబాట యాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూన్ 4న కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించనున్న ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు, గోరెటి వెంకన్న, వందేమాతరం శ్రీనివాస్ హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అలీమొద్దీన్, యాదయ్య, గాలయ్య, వెంకటేశ్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

మహ్మద్ హాజిని ఆదుకుంటాం

తలకొండపల్లి: మహ్మద్ హాజికి ఆధునిక వైద్యం అందజేసి అన్ని విధాలుగా ఆదుకుంటామని సంఘసంస్కర్త, గ్రామ నాయకుడు నారెడ్డి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని జూలపల్లి ఆడపడుచు అయిన నూరమ్మ భర్త మహ్మద్ హాజి అనారోగ్యానికి గురయ్యారు. ప్రస్తుతం జూలపల్లిలోనే నివాసముంటున్నారు. మోకాలుకు సర్జరీ నిమిత్తం హాజి మహబూబ్‌నగర్‌లోని ఎస్‌వీఎస్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. శుక్రవారం ప్రశాంత్‌రెడ్డి ఆస్పత్రికి చేరుకున్నారు. హాజీ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నాడు. ఆధునిక వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. తక్షణ సాయంగా రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేశాడు. అనతంరం ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ హాజీ చికిత్సకయ్యే హాస్పిటల్ ఖర్చులను భరిస్తానని భరోసా పలికారు. కార్యక్రమంలో వెంకటేశ్‌గౌడ్, శివ, తరుణ్, అరుణ్‌గౌడ్, కొండల్‌రెడ్డి, జగదీశ్‌గౌడ్, బైరమోని మధు, తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్ ఆస్పత్రిలో ఆర్థికసాయం అందజేస్తున్న ప్రశాంత్‌రెడ్డి

బెల్లి లలిత జీవితం యువతకు స్ఫూర్తిదాయకం



ఇబ్రహీంపట్నం: నివాళి అర్పిస్తున్న యాదవ సంఘ నేతలు



ఇబ్రహీంపట్నం రూరల్: పోచారంలో..

ఇబ్రహీంపట్నం రూరల్: రాష్ట్ర ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన బెల్లి లలిత యువతకు స్ఫూర్తిదాయకమని యాదవ సంఘం మండల అధ్యక్షుడు దాయి నరేశ్ అన్నారు. శుక్రవారం ఆమె వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని పోచారం గ్రామంలో లలిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దగొల్ల లక్ష్మయ్యదాయి జంగయ్య, గొర్రెల సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్, మల్లన్నగుడి చైర్మన్,సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్, తరుణ్‌తేజ, శేఖర్, సురేశ్, రమేశ్, అవినాశ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: తెలంగాణ గాయకురాలు, గానకోకిల బెల్లి లలిత వర్ధంతిని ఇబ్రహీంపట్నంలో శుక్రవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహికంచారు. ఈ సందర్భంగా స్థానిక అమర వీరుల స్థూపం వద్ద ఆమె చిత్రపటాన్ని ఉంచి పూలమాల వేసి నివాళి అర్పించారు. యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బర్ల జగదీశ్‌యాదవ్, రాష్ట్ర కార్యదర్శి కసరమోని మల్లేశ్, రాష్ట్ర నాయకులు మర్పల్లి అంజయ్యతో, శ్రీరామ్, నారాయణయాదవ్, శ్రీశైలం, వెంకటేశ్, మహేశ్, శివ, రవిరాజ్, మల్లేష్, వేణు, మహేందర్ పలువురు నివాళి అర్పించారు.



కడ్తాల్: నివాళులర్పిస్తున్న నాయకులు

యువజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో..

కడ్తాల్: వివేకానంద యువజన సంఘం, యువజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ ఉద్యమ నాయకురాలు, గాయని బెల్లి లలితక్క వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఆమె చేసిన పోరాటాలను, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాఘవేందర్, జెడ్పీటీసీ సభ్యుడు దశరథనాయక్, నాయకులు వెంకటేశ్, రవి, లక్ష్మీనారాయణ, కృష్ణ, చెన్నయ్య, యాదయ్య, దేవ్లా, లింగం మహేశ్, నర్సింహ, మహేశ్, శివ, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలి

ఇబ్రహీంపట్నం: ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి ఎంపీడీఓ క్రాంతికిరణ్ అన్నారు. శుక్రవారం ఆయన కర్ణంగూడలో ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా క్రాంతికిరణ్ మాట్లాడుతూ.. జాబ్‌కార్డున్న వారు పనులు చేయాలని, లేని వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అనంతరం కార్మికులకు పేస్లిప్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవితతిరుమల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ఆంజనేయులు, ఉపాధి హామీ అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ తిరుపతిచారి, గ్రామ కార్యదర్శి వినోద్ తదితరులు పాల్గొన్నారు.



కూలీలతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంపీడీఓ క్రాంతికిరణ్